క్లుప్తంగా

చాంబర్ ప్లాటినం జూబ్లీ వేడుకలకు ఆహ్వానం



వరంగల్ : వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ 75 సంవత్సరాలు పూర్తి చేసుకొని ప్లాటినం జూబ్లీ వేడుకలు నిర్వహించే కార్యక్రమానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌లకు ఆహ్వాన లేఖలను అందించి ఆహ్వానించారు. మంగళవారం మంత్రి దయాకర్‌రావు, ఎమ్మెల్యే రమేష్‌లను హన్మకొండలోని క్యాంప్ కార్యాలయంలో కలిసి సీఎం కేసీఆర్‌తో పాటు ఇతర మంత్రులను ఈ వేడుకలకు ఆహ్వానించేందుకు సహాయ సహకారాలు అందించాలని ఛాంబర్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వేద ప్రకాశ్, శ్రీనివాస్, సంపత్, వీరారావు, రాజేష్‌కరాణీ, సురేందర్, మధుకర్, సత్యనారాయణ తదితరులు కోరారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

కాజీపేట : పట్టణంలోని స్వయంభూ శ్రీశ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలో మంగళవారం గణపతి దీక్షల వాల్‌పోస్టర్లను మంగళవారం కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో అయినవోలు రాధాకృష్ణశర్మ, ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకులు పాల్గొన్నారు.

అంజన్నకు ప్రత్యేక పూజలు

కాజీపేట: నగరంలోని 63వ డివిజన్ దక్షిణముఖ అభయాంజనేయస్వామి ఆలయంలో లక్ష మల్లెలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం రెండో మంగళవారం, ఆంజనేయుడికి ప్రీతికరమైన రోజుకావడంతో పాటు భక్తులు సమర్పించిన మల్లెలతో ఘనంగా అలంకరణ చేశారు. ఈనేపథ్యంలో ఆలయ ప్రధాన పూజారి జాగర్లపూడి శ్రీనివాసశర్మ స్వామివారికి సహస్రధారలతో అభిషేకాలు, అర్చనలు చేయించారు.

దాతలు ముందుకు రావాలి

హన్మకొండ చౌరస్తా: ప్రసూతి సమయంలో గర్భిణులకు రక్తం అందక చాలా మంది ఇబ్బంది పడుతుంటారని ఈ సమయంలో రక్తదానం చేయడానికి దాతలు ముందుకు రావాలని హనుమకొండ ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి అన్నారు. మంగళవారం స్వేరోస్ ఆధ్వర్యంలో జీఎంహెచ్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. బ్లడ్ బ్యాంక్ ఇన్‌చార్జ్ డాక్టర్ మంజుల, స్వేరోస్ బాధ్యులు కిషన్, రాజేంద్రప్రసాద్, మనోజ్, సాయికుమార్, కిరణ్, నరసింహ, ప్రమోద్, అశోక రాంచరణ్, రఘుపతి, అరవింద్ పాల్గొన్నారు

సార్నికను అభినందించిన కలెక్టర్



హన్మకొండ అర్బన్ : ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్‌లో స్థానం సంపాదించుకున్న నగరంలోని శ్రీ చైతన్య పాఠశాలలో 3వ తరగతి చదువుతున్న వి.సార్నికను కలెక్టర్ సిక్తా పట్నాయక్ అభినందించారు. 118 రసాయన మూలకాలు (నేమ్ ఆఫ్ ది ఎలిమెంట్స్)ను 2.30 నిమిషాల్లో చెప్పడంతో సార్నిక ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్‌లో స్థానం సంపాదించుకుంది. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం మల్లెపాటి శ్రీధర్‌రావు, శ్రీవిద్య, డీజీఎం చేతస్, ఆర్‌ఐ రామ్‌కీ, జెడ్‌ఏసీ మహేష్, ప్రిన్సి పాల్ వినయ్‌రెడ్డి, డీన్ ప్రవీణ్, ఏఓ రాకేష్, ఉపాధ్యాయులు ప్రణీత, రజితలు పాల్గొన్నారు.

కాలభైరవుడికి ప్రత్యేక పూజలు

కాశిబుగ్గ : కాశీవిశ్వేశ్వరాలయంలోని కాలభైరవుడికి మంగళవారం అష్టమిని పురస్కరించుకుని సాయంత్రం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కర్పూర తైలచూర్ణంతో అభిషేకం చేయించి గారెలతో మాల వేసి కొబ్బరి, బెల్లం నైవేద్యంగా పెట్టి పూజలు చేశారు. అష్టమి రోజు ఇలా పూజలు చేస్తే జాతకంలో ఉన్న సమస్త గ్రహదోషాలు తొలగి ఈశ్వర అనుగ్రహంతో ఆయుష్షు పెరుగుతుందన్నారు. అర్చకులు సందీప్, కళ్యాణ్, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు భవిష్యత్‌పై అవగాహన ఉండాలి

హన్మకొండ అర్బన్ : విద్యార్థులు భవిష్యత్తుపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఆర్.ప్రేమకళ అన్నారు. మంగళవారం సుబేదారిలోని గిరిజన పోస్ట్‌మెట్రిక్ హాస్టల్‌లో విద్యార్థులకు నిర్వహించిన 'కెరీర్ అవేర్‌నెస్ ప్రోగ్రాం' లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు కెరీర్ సంబంధించిన విషయ అవగాహన సద్వినియోగం చేసుకొని మంచి ఉద్యోగాలు పొందాలని సూచించారు. అనంతరం డాక్టర్ వెంకట్రాం రెడ్డి విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ లింగాల శ్రీరాములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దంచికొట్టిన వాన

రెండు రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తుండడంతో చెరువులు, కుంటలు అలుగుపోశాయి. రోడ్ల వెంబడి వరద నీరు ప్రవహించడంతో జనజీవనం అస్తవ్యస్తమైంది. నగరంలో పలు ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కాలనీల్లోకి వరద నీరు చేరడంతో చెరువులు, కుంటలుగా దర్శనమిచ్చాయి. కొన్ని చోట్ల చెరువులకు గండి పడడంతో నీరంతా ఇళ్ల చుట్టూ చేరుకుంది. రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. అధికారులు వరద నీటిలో చిక్కుకున్న బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించారు. – సాక్షి నెట్‌వర్క్

పెగడపల్లి-బైరాన్‌పల్లి బ్రిడ్జి వద్ద వరద



లేబర్‌కాలనీలోని ఓ ఇంట్లోకి చేరిన వరదనీరు



మత్తడి పోస్తున్న వడ్డేపల్లి చెరువు





పెంబర్తి-గుంటూరుపల్లి మార్గమధ్యలో దెబ్బతిన్న రోడ్డు



మధ్యకోటలో నీటమునిగిన పంట పొలాలు



ప్రశాంత్‌నగర్‌లో ప్రవహిస్తున్న వరదనీరు



శివనగర్‌లో రోడ్లపై ఏరులై పారుతున్న వరదనీరు



శివనగర్‌లో నీటమునిగిన కిరాణం షాపు



భద్రకాళి చెరువు వద్ద సందర్శకుల సందడి



రాంపూర్‌లో భారీ వరదకు తెగిపోయిన రోడ్డు

ట్రాఫిక్ పోలీసులకు రెయిన్‌కోట్స్ పంపిణీ

వరంగల్: వర్షాభావ పరిస్థితుల్లో ట్రాఫిక్ పోలీసులు డ్యూటీపరంగా ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వారికి రెయిన్‌కోట్స్ వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ నుంచి అందించడం అభినందనీయమని ట్రాఫిక్ ఏసీపీ ఎ.మధుసూదన్ అన్నారు. మంగళవారం వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి ఏసీపీ మధుసూదన్, ఇన్స్‌పెక్టర్ బాబూలాల్, ఎస్సై రణధీర్‌రెడ్డి, ఆర్ఎస్ఐ పూర్ణచందర్‌ల సమక్షంలో పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ రెయిన్‌కోట్స్‌ను అందజేసి ఉదారతను చాటిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఛాంబర్ ప్రధాన కార్యదర్శి మడూరి వేదప్రకాష్, సాగర్ల శ్రీనివాస్, అల్లె సంపత్, రాజేశ్వరరావు, రమేష్, చింతలపల్లి వీరారావు, వేణుగోపాల్, రాజేష్ కరాణి, మధుకర్, సత్యనారాయణ, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సిబ్బందికి రెయిన్‌కోట్స్ అందిస్తున్న ఏసీపీ

బీజేపీ నేతలు తప్పడు ప్రచారం మానుకోవాలి



నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్ల చిత్రాలను చూపిస్తున్న బీఆర్ఎస్ నేతలు

కాశిబుగ్గ : డబుల్ బెడ్రూం ఇళ్లపై బీజేపీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలు మానుకోవాలని 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనీల్, జడ్ఆర్‌యూసీసీ సభ్యుడు చింతాకుల సునీల్ హెచ్చరించారు. మంగళవారం వారు బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఓ సిటీలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ బీజేపీ నాయకులు నగరాభివృద్ధికి చేసిందేమి లేదు గానీ చేస్తున్న వారిపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. తూర్పునియోజకవర్గంలో 2,200 డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం పూర్తి కావస్తున్నాయని వాటిని త్వరలో అర్హులైన వారికి అందజేస్తామన్నారు. ఈటల రాజేందర్ నిన్న మొన్న బీజేపీలోకి వచ్చి మాట్లాడుతున్నారని ఆయన ఏడేళ్ల అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఏం చేశారో చెప్పాలన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మండల సురేష్, కూచన క్రాంతి, సంగినేని దేవేందర్, జన్ను ప్రభాకర్, రాంకీ యాదవ్, రాజ్‌కుమార్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

డీఈఓ కార్యాలయం ఎదుట ధర్నా

విద్యారణ్యపురి: జిల్లాలో అనుమతి లేకుండా నడుపుతున్న ప్రైవేట్ పాఠశాలల వివరాలను ప్రకటించాలని వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యూఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో మంగళవారం హనుమకొండలోని డీఈఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. వివిధ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని, అంతేగాకుండా డొనేషన్ల పేరుతో అడ్మిషన్లు, పాఠ్యపుస్తకాలు ఇతరత్రా ఫీజులు కలిపి వసూలు చేస్తున్నారని ఆరోపించారు. జిల్లాలో ఒకే క్యాంపస్ పేరుతో అనుమతి తీసుకొని పలుచోట్ల కూడా నడుపుతున్న విద్యాసంస్థలు ఉన్నాయని ఆయా విద్యాసంస్థలపై విచారణ కమిటీ వేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డీఈఓ ఎండి అబ్దుల్‌హైకి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాలోతు రాజేష్‌నాయక్, ఉపాధ్యక్షుడు హరీష్, బాధ్యులు యశ్వంత్, ప్రశాంత్, రాకేష్, మహేష్, రాజు, ప్రమోద్, రాఖీ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న యూఎస్ఎఫ్ఐ నాయకులు

జీపీ భవన నిర్మాణానికి స్థల పరిశీలన



జీపీ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్

హసన్‌పర్తి : మండలంలోని అన్నాసాగరంలో కొత్తగా నిర్మిస్తున్న జీపీ భవన నిర్మాణానికి మంగళవారం ఎమ్మెల్యే అరూరి రమేశ్ స్థలాన్ని పరిశీలించారు. ప్రస్తుతం గ్రామంలో శిథిలావస్థకు చేరిన కమ్యూనిటీ భవనాన్ని తొలగించిన ఆ స్థలంలో గ్రామపంచాయతీ భవనం నిర్మించాలని నిర్ణయానికి వచ్చారు. కొత్తగా నిర్మిస్తున్న భవనం పైఅంతస్తులో మహిళా సంఘ భవనాన్ని నిర్మించడానికి ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. అలాగే ప్రస్తుత ఉన్న పంచాయతీ భవనాన్ని గ్రంథాలయానికి వినియోగించాలని ఆలోచనకు వచ్చారు. ఎమ్మెల్యే వెంట సర్పంచ్ అమితారెడ్డి, వైస్ ఎంపీపీ రత్నాకర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ జీవన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండి రజనీకుమార్ తదితరులు ఉన్నారు.

పరామర్శ...

అనారోగ్యంతో మృతి చెందిన రాజారపు శ్రీరామ్ మృతదేహాన్ని మంగళవారం ఎమ్మెల్యే అరూరి రమేష్ సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతుడి తండ్రి రాజారపు భిక్షపతిని ఓదార్చారు. అలాగే ఇటీవల మరణించిన అన్నాసాగరం గ్రామానికి చెందిన బండా మాధవరెడ్డి కుటుంబాన్ని కూడా ఎమ్మెల్యే అరూరి పరామర్శించారు.

గతిశక్తి ప్రాజెక్ట్ మేనేజర్‌కు సన్మానం

కాజీపేట రూరల్ : కాజీపేట తెలంగాణ రైల్వే జేఏసీ నాయకులు సికింద్రాబాద్ డివిజన్ గతిశక్తి ప్రాజెక్ట్ మేనేజర్ సుబ్రహ్మంను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. మంగళవారం కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్, చైర్మన్ కోండ్ర నర్సింగరావు విలేకర్లతో మాట్లాడుతూ 2001లో సుబ్రమణ్యం ఏడీఆర్ఎంగా ఉన్న సమయంలో కాజీపేట జంక్షన్‌కు డీఆర్ఎంతో కలిసి వచ్చినప్పుడు రైల్వే జేఏసీ నుంచి వ్యాగన్ పీఓహెచ్ షెడ్ స్థలం కోసం అడుగగా అప్పటి జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ వద్దకు వెళ్లి అడిగారు. వ్యాగన్ కోసం 150 ఎకరాలు సేకరించినట్లు కలెక్టర్ చెప్పారు. జిల్లా కలెక్టర్ 150 ఎకరాలు మ్యూటేషన్ చేసి ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో రైల్వే జేఏసీ ఎస్.లక్ష్మీనారాయణ, బి.వెంకటేష్, కరుణాకరచారి, ఎండి.గౌస్, డి.ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు

బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

- లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన ఆయా పార్టీల నాయకులు

వరంగల్ చౌరస్తా : వర్ష బాధితులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు అన్నారు. వరంగల్ నగరంలో లోతట్టు ప్రాంతాలను మంగళవారం ఆయన పర్యటించి బాధితులను ఓదార్చారు. ఆయన వెంట పాడిశెట్టి శ్రీనివాస్, కందిమళ్ల మహేష్, మంద శ్రీనివాస్, రియాజ్ ఉన్నారు.

హన్మకొండ: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి ముంపునకు గురైన హనుమకొండలోని 9వ డివిజన్‌లో కాకతీయ కాలనీ 1, 2, వడ్డెర కాలనీ, 4వ డివిజన్‌లోని జ్యోతిబసు కాలనీ, లోటస్ కాలనీ, జ్యోతిరావు పూలే కాలనీలను బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడిపార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన పర్యటించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు, ఎదుర్కొంటున్న ఇబ్బందులు తెలుసుకున్నారు. లోటస్ కాలనీలో తానే స్వయంగా ప్రైవేట్ జేసీబీని రప్పించి నీరు వెళ్లిపోయేలా మరమ్మతు చేయించారు.

అధ్వానంగా డ్రెయినేజీలు

వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలో డ్రెయినేజీలు అధ్వాన్నంగా తయారయ్యాయని సీపీఎం నాయకులు కూస రాజేష్, అరెల్లి శ్రీమాత అన్నారు. మంగళవారం 56, 57వ డివిజన్ కమిటీల ఆధ్వర్యంలో హనుమకొండలోని జవహర్‌నగర్, గోకుల్‌నగర్ ప్రాంతాలను సీపీఎం బృందం సందర్శించింది. సందర్శించిన వారిలో సీపీఎం నాయకులు వి.లింగమూర్తి, శ్రీలత, స్వప్న, రజిత, రమ ఉన్నారు.

హన్మకొండ అర్బన్ : నగరంలో కురుస్తున్న భారీవర్షాల వరదలకు గురైన 49వ డివిజన్‌లోని జులైవాడ, ప్రకాశ్‌రెడ్డిపేట, రామకృష్ణనగర్, బంధం చెరువు, నాగేంద్రనగర్ కాలనీ ప్రాంతాలను మాజీ డీసీసీబీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వరద ప్రవాహానికి గురైన కుటుంబాలను కలిసి మనోధైర్యాన్ని కల్పించారు. ఆయన వెంట రెడ్డి సంఘం అధ్యక్షులు ప్రకాశ్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాదె రణధీర్‌రెడ్డి, కట్ట రఘుపాల్‌రెడ్డి, సూదుల రత్నాకర్‌రెడ్డి, ఎన్వీ రవీందర్‌రెడ్డి, వల్లపు యాదగిరి ఉన్నారు.



వరంగల్ చౌరస్తా: లోతట్టు ప్రాంతంలో పర్యటిస్తున్న ప్రదీప్‌రావు



హన్మకొండ: లోటస్ కాలనీని పరిశీలించి స్థానికులతో మాట్లాడుతున్న రాకేష్ రెడ్డి



హన్మకొండ అర్బన్ : వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శిస్తున్న జంగా రాఘవరెడ్డి

సంక్షిప్త సమాచారం

సేవా కార్యక్రమాల్లో ముందుండాలి

హసన్‌పర్తి: సేవా కార్యక్రమాల్లో లయన్స్‌క్లబ్ సభ్యులు ముందు వరుసలో ఉండాలని క్లబ్ తాజా మాజీ గవర్నర్, మల్టిపుల్ జాయింట్ సెక్రటరీ కన్నా పరుశరాములు అన్నారు. స్థానిక లయన్స్ క్లబ్ నూతనకార్యవర్గ ప్రమాణస్వీకారం సోమవారం రాత్రి కిట్స్ కాలేజీ సమీపంలోని బాలాజీ గార్డెన్‌లో జరిగింది. కార్యక్రమానికి పరుశరాములు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా 14 లక్షల మంది సభ్యులతో లయన్స్‌క్లబ్ సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఎలుక రాజుశ్రీకాంత్, కార్యదర్శి ఇనుముల కృపాకర్, కోశాధికారి నేదునూరి కుమారస్వామి ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో మాజీ మల్టిపుల్ చైర్మన్ ప్రొఫెసర్ గోపాల్‌రెడ్డి, రెండో ఉప గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి వెంకటరమణారెడ్డి, పాల్గొన్నారు.

మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

ఖిలా వరంగల్: వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టిన ప్రధాని మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని, ఇందుకు రైతులు, కార్మిక లోకం ఏకం కావాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలమల్లేష్ పిలుపునిచ్చారు. మంగళవారం వరంగల్ శివనగర్‌లోని సీపీఐ తమ్మెర భవనంలో చిలువేరి విజయ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తుందని ఆరోపించారు.

మణిపూర్ దుశ్చర్యలను ఖండించాలి

వరంగల్: భారతదేశంలోని మణిపూర్‌లో జరిగిన సంఘటనలు ప్రతి భారతీయుడు ఖండించాలని ఎన్‌సీఆర్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు అబ్రహం అన్నారు. మంగళవారం కెమిస్ట్ భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మణిపూర్‌లో జరిగినటు వంటి సంఘటనలు క్రైస్తవ సంఘాలుగా మేము ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి దుశ్చర్య మరోమారు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

హసన్‌పర్తి : మణిపూర్‌లో శాంతియుత వాతావరణం నెలకొల్పాలని కోరుతూ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.భీమారంలోని ఐపీసీ చర్చిలో పలువురు వక్తలు మాట్లాడారు.

30న ప్రతిభా పురస్కారాల ప్రదానం

నయీంనగర్ : 10వ తరగతి, ఇంటర్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మేదరి ఎంప్లాయీస్ వెల్ఫేర్ సొసైటీ వరంగల్ అర్బన్ జిల్లా ఆధ్వర్యంలో ఈనెల 30న ప్రతిభా పురస్కారాలు, నగదు బహుమతి ఇవ్వనున్నట్లు సొసైటీ అధ్యక్షుడు ప్రతాపగిరి ప్రసాద్ తెలిపారు. ఈ నెల 28లోపు 96187 14030, 72077 88103 నంబర్లలో సంప్రదించి వివరాలు తెలపాలన్నారు.

కేఏఐ రాష్ట్ర రెఫరీ కమిషన్ చైర్మన్‌గా భరత్

వరంగల్ స్పోర్ట్స్: కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా (కేఏఐ) ఉమ్మడి వరంగల్ జి ల్లా అధ్యక్షుడిగా హనుమకొండ జులైవాడకు చెందిన సీనియర్ కరాటే మాస్టర్ నన్నపునేని భరత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కరీంనగర్‌లో ఆదివారం జరిగిన కేఏఐ రాష్ట్ర కమి టీ సమావేశంలో జిల్లా అధ్యక్షుడిగా భరత్, కార్యదర్శిగా బండారి సంతోష్, కోశాధికారిగా సీహెచ్ సు ప్రియ ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. వీరు రెండేళ్ల పాటు పదవిలో కొనసాగుతారన్నారు.

ఇద్దరు పిల్లలతో తండ్రి అదృశ్యం

ఖిలా వరంగల్ : వరంగల్ మిల్స్‌కాలనీ పరిధిలోని ఉర్సు కరీమాబాద్‌కు చెందిన మీరాల సౌజన్య (28) హైదరాబాద్‌లో చదువుకుంటున్న సమయంలో ఆమెకు బిహార్ రాష్ట్రానికి చెందిన సోనుయాదవ్‌తో పరిచయం ఏర్పడి పదేళ్ల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు జాను(8), మౌనిక(6) ఉన్నారు. భార్యా, భర్తలు మనస్పర్థలు వచ్చి విడిపోయారు. సౌజన్య ఇద్దరు పిల్లలను తీసుకొని ఉర్సు కరీమాబాద్‌లోని పుట్టింట్లో ఉంటూ చదివిస్తుంది. రెండు నెలల క్రితం సోనుయాదవ్ వరంగల్‌కు వచ్చి సౌజన్యతో సఖ్యతగా ఉన్నాడు. ఈ నెల 20న ఇద్దరు పిల్లలను ఇంట్లో వదిలేసి స్కూల్ బ్యాగ్ కొనుగోలు చేసేందుకు సౌజన్య వరంగల్ చౌరస్తాకు వచ్చి బ్యాగు తీసుకొని ఇంటికి వెళ్లగా ఆమెకు భర్త, ఇద్దరు పిల్లలు కనిపించలేదు. వెంటనే వారి కోసం హైదరాబాద్‌తో పాటు వరంగల్‌లో స్నేహితులు, బంధువులు ఇళ్లల్లో వెతికినా వారి ఆచూకీ లభించలేదు.. సౌజన్య ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్‌పెక్టర్ మస్క శ్రీనివాస్ తెలిపారు.

పేకాట శిబిరంపై టాస్క్‌ఫోర్స్ దాడి

వరంగల్ క్రైం: పేకాట అడుతున్న శిబిరంపై దాడి చేసి పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసినట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ జితేందర్‌రెడ్డి తెలిపారు. సుబేదారి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎన్జీఓస్ కాలనీలో ఎస్‌డీ.అంకూస్ ఇంట్లో పేకాట ఆడుతున్నట్లు వచ్చిన పక్కా సమాచారంతో అక్కడకు వెళ్లి తనిఖీ చేయగా ఏడుగురు పట్టుబడినట్లు తెలిపారు. నిందితుల నుంచి రూ.2,67,600 నగదు, ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. నిందితులు విజయపాల్‌కాలనీకి చెందిన ఎస్‌డీ అంకూస్, ఇందిరమ్మ కాలనీకి చెందిన గుర్రం సారయ్య, వాజ్‌పేయ్ కాలనీకి చెందిన పాలపర్తి బాబు, స్నేహనగర్‌కు చెందిన చాపల వేణు, ములక్నూర్‌కు చెందిన చింటారి సాంబయ్య, హన్మకొండకు చెందిన గుగులోతు రాజేంద్రప్రసాద్, జులైవాడకు చెందిన తుమ్మల ఆనంద్‌రెడ్డిలను సుబేదారి పోలీసులకు అప్పగించినట్లు ఏసీపీ జితేందర్‌రెడ్డి పేర్కొన్నారు.

పరామర్శ

హసన్‌పర్తి : మహాజన సోషలిస్ట్ పార్టీ హన్మకొండ కో-ఆర్డినేటర్ రాజారపు భిక్షపతిని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పరామర్శించారు. భిక్షపతి కుమారుడు శ్రీరామ్ అనారోగ్యంతో మంగళవారం హైదరాబాద్‌లో మృతి చెందాడు. సమాచారం అందుకున్న మంద కృష్ణ మాదిగ అన్నాసాగరంలోని రా జా రపు ఇంటికి వచ్చారు.మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించి అంతిమయాత్రలో పా ల్గొన్నారు. ఎస్సీ, ఎస్టీ మాని టరింగ్ కమిటీ సభ్యు డు రవిమాదిగ, కుమార్, దుర్గారాం,పవన్,యుగంధర్ శ్రీరామ్మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

వాసవి ఆస్పత్రిలో ఐవీఎఫ్ డే వేడుకలు

హన్మకొండ: హనుమకొండ నయీంనగర్‌లోని వాసవి హాస్పిటల్‌లో మంగళవారం వరల్డ్ ఐవీఎఫ్ డే వేడుకలు జరిగాయి. తల్లులు, సిబ్బందితో కలిసి ఆస్పత్రి వైద్యులు డాక్టర్ ఎం.వాసవి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్‌లో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ సంతానలేమి దంపతులకు ఐవీఎఫ్ దోహదపడుతున్న తీరును వివరించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని సంతానలేమి దంపతులకు అత్యాధునిక, అద్భుత సేవలు అందిస్తున్న సంతాన సాఫల్య కేంద్రమన్నారు.



కేక్ కట్ చేస్తున్న డాక్టర్ వాసవి